# అసలు మనిషి

నందిని సిధారెడ్డి

"ఆ పూల్లో నువ్ మాట్లాడొద్దు" అంది మధు గంభీరంగా.

ఆడవాళ్ళలో ఈ దరిద్రమైన గుణం ఎందుకుంటుందో నా కర్థం కాదు. ఏమంత చనువు లేకున్నా, ఇదరి మధ్య సాన్నిహిత్య మసలు లేకున్నా కాస్త ఎక్కువ పేపు మాట్లాడితే చాలు. మనల్ని శాసించటం ప్రారంభిస్తారు, మనమీద పెత్తనం ఫీలవుతారు. దాన్ని ప్రదర్శించు కోటానికి, బుజువేసు కోటానికి అవకాశాల కోసం దేబెమొహాలు పెట్టుకుని చూస్తారు. నాకదే నచ్చదసలు.

"ఎవర్తో" అడిగాను చిరునవ్వు చిలకరిస్తూ.

"అదిగో మెట్లమీంచి దిగుతున్నాడే, అతను .... అతన్తో," అందికొంగతో కలినిమడుతూ వేలితో అతన్ని చూపెడుతూ. అటుకేసి చూశాను "కిరణ్". నాకాశ్చర్యం వేసింది. అతను శుద్ధ అమాయకుడు.

"అతనంటే నాకు జాలి" అన్నాన్నేను మధు మొహంలోకి చూస్తూ. పెద్దగా నవ్వి "ఎన్ని లీటర్లో" అంది వి... ఆ మాటకి విద్యావతి నవ్వటం బొత్తిగా నచ్చ లేదు నాకు. పైగా "కిరణ్" దగ్గరగా వొచ్చాడుకూడా, బాగుండదని నేను చూడనట్లు ఈ తిప్పుకున్నా.

"నమస్తేనే అన్నా". జోడించిన రెండు చేతులూ, చేతుల్లో ఫైలు రెండు నిమిషాలు దాకా దించనేలేదు. అక్కడున్న అమ్మాయిలందరికీ ఒక్కొక్కరికీ ...డితే అంతసేపు పట్టదా" అన్నట్టుందతని చూపు, ఏంమాట్లాడాలి పించలేదు. కానీ. మధుని ఏడిపించటానికన్నా మాట్లాడాలని ...ంచింది.

"ఎటూ?" అడిగా.

"డిపార్ట్ మెంట్ కే"

"క్లాసుందా?"

"లే, ప్రొఫెసర్ గారికి కొంచెంమస్క్రిప్ట్ యిద్దామని...."

"సరే" అని మధు ...ళ్ళవేపు తిరిగాను. ఫైలు పైకెత్తుకుంటూ కిరణ్ వెళ్ళిపోయాడు.

వచ్చే పొయ్యే వాళ్ళమీద కామెంట్స్ చేసుకుంటూ నవ్వటానికీ సాహిత్యానికీ సినిమాలకి సంబంధించి పిచ్చాపాటీ మాట్లాడు కోటానికి కారిడార్ సర్వదా అనుకూలం కాబట్టి వచ్చినట్టు అక్కడే చేరాం మేం.

"చూడు, ఆ రాస్కెల్ ఎలాచూస్తాడో_ వాడితో మాట్లాడితే వీళ్ళ యింక మేమె వరమూ మాట్లాడం." క్రోపం వచ్చింది.

మీరే లేందే నేను బతక లేను_ నా జీవిత సర్వస్వమూ మీరే" అని సినిమాహీరోలా నేనేమి అన్లేదే? ఎందు కంత వేదిరింపు? భరించలేక పోయా.

"మాట్లాడ కండి_నాకుపోయేదేముంది?" గుండె కంటే నోరే ముందడుగేసింది.

"అంత గొప్పవాడా?" అంది మధు ఎగతాళిగా.

"అంత దుర్మార్గుడా?" అన్నాన్నేను.

"దుర్మార్గుడు నయం! వాడికో రకం పిచ్చుంటుంది. ఈ బ్లడీ బాస్టర్డు దేనికీ చెందడు. దూరంగా కూచుండి కుక్కలా దొంగ చూపులూ - వాడూ - ఎంత అసహ్యంగా వుంటుందీ? ఆడ పిల్లల వెనక వాళ్ళ నడకల్ని ఎగతాళి చేస్తూ నడవటం _ ఇండ్ల దాకా మా వెంట కాపలా రావటం_ అలా అఘోరించక పోతే, ఈ విశాల విశ్వవిద్యాలయంలో ఎందరితోనో మాటాడ్తాం కదా, వాణ్ణి వచ్చి మాటాడమన్నాం. ఆ ధైర్యమూ లేదు. బ్లడీ డాగ్. వాన్తో నువ్వెట్లా మాట్లాడగల్గుతున్నావో బాబూ.... ఛ."

నా. కివేవీ నమ్మబుద్ధి కాలేదు. కిరణ్ కి అంత ధైర్యముందని నేనెప్పుడూ అనుకోను.

"ఏమో, నేనమ్మలేను" ఇంకా ఉడికిద్దామని అన్నాను,

మధుకి ఆవేశం వచ్చినట్టు నా చెయ్యి పట్టుకుని లాక్కెళ్తోంది _ "నువ్వే చూస్తావు రా"

ఆడవాళ్ళ చెయ్యి తగిలేనే మెత్తగా, సుత్తుగా వుంటుందనుకునే నేను _ మధు చెయ్యి పట్టుకుని లాక్కెళుతున్నా ఏమనిపించక పోవటం మరీ వింతగా అనిపించింది. మా క్లాసురూందాకా లాక్కెళ్ళి విద్య వాళ్ళ బెంచి మీద కేసి నా తల నొంచి "చూడు" అంది. కిరణ్ గాడి రాతే. వాడి అక్షరాలే. పొద్దున ఫిలాసఫీ వాళ్ల క్లాసులు _ సాయంత్రం మా క్లాసులు ఆ రూంలోనే జరుగుతాయి. అటు తిరిగి మెల్లగా చదివాను. "చెలీ, రాత్రికి వొస్తావా?". నెత్తి గొక్కున్నాను. మళ్ళా లాక్కెళ్ళి యింకో బెంచీ చూపింది. "డార్లింగ్, ఐ వాంట్ టూ స్లీప్ విత్ యూ _ కె." "సుజీ! నీ వక్షసంపద అంటె పడిచస్తా" నేను కళ్లు మూసుకోలేదు కానీ, నోరు మూసుకోక తప్పలేదు.

ం ం ం


రాజకీయాలో, సాహిత్యమో, తాగుడో, పేకాటో యింకా యిలాటివేవో ...త స్నేహితుల్ని కొట్టుకొస్తాయని తెలుసు కానీ _ వింత పరిచయం వుంటుందనుకో లేదు.

ఎప్పుడో ఓసారి పంక్తిలో కూచుంటే "లాస్ట్ వన్"గా లేచి అందరి ఎగతాళికి గురయ్యే నేను హాస్టల్ లో అడుగు పెటడం తో రోజూ గొప్ప ఇబ్బందయేది "మెస్" లో నాదే చివరై హేళన పాలవుతానని బాధపడున్నా. రెండో రోజున ఒకవ్యక్తి నా దృష్టిలో కొచ్చాడు. నేను మెస్ కెళ్ళే టప్పటికే తింటున్నాడతను. టేబుల్ క్లీన్ చేసాక నేను వెళ్ళి కూచుని, తిని లేచాను. ఇంకో ఫ్రెండ్ కలిస్తే మెస్ ముందే నిలబడి పది నిమిషాలు గడిపేం! వెళ్తూ మెస్ లోకి చూస్తే అతని భోజనం పూర్తి కాలేదు. ఆలోచిస్తూనే ఉన్నాడు నోట్లో ముద్దతో. వర్కర్స్ నాకేసి చూసి చిన్నగా నవ్వారు. అది అతని గురించేనని తెలుసు కోటం ఏమంతకష్టంకాలేదు. ఓరోజు అనుకో కుండా అతని పక్కసీట్లోనే కూచుండి తినాల్సి వొచ్చింది నాకు. పలకరించాలనే.

"ఏ డిపార్ట్ మెంట్?"

"తెలుగు"

ఒకే దెబ్బకి రెండు పిట్టలు !



"నాది ఫిలాసఫీ" అన్నాడతను. నేను తెలుగు అనటంతో అతని కళ్ళు ఒటకరించాడు. తృప్తి ఫీలయాడు. సంభాషణని మెలగా భగవద్గీత లోకి లాగాడు. తెలుగు వాళ్ళంటే భగవద్గీత, భారతం, ప్రబంధాలూ తప్ప ఇతర విషయాలు ఏవీ తెలియవనీ, తెలవ్వాదనీ ఎందు కనుకుంటారో నాకర్థం కాదు. ఆత్మ పరమాత్మల గురించే మాట్లాడాడు తిన్నంత సేపు. నేను "కట్" చేసి లేవబోతే "కంపెనీ" ఇవ్వమంటాడు. పోనీ అని కూచుంటే ఆత్మనీ, పరమాత్మనీ కలిపి నా మెడకు గంటలా కట్టటానికి ప్రయత్నం చేస్తాడు.

ఆ తర్వాత మేమెప్పుడు కలుసుకొన్నా మెస్‌లోనే. మెస్ పుణ్యమాని మా స్నేహం మూడుపువ్వులూ ఆరు కాయలు కావటానికి వరుగులుతీసింది. ఓరోజు గాంధీ గారి "ఓప" సిద్ధాంతం వమనం చేశాడు. అప్పటినుండి కన్ను ఫిలాసఫీ దగ్గర్నుంచి ఎన్టీరామ రావు సినిమాలదాకా పొగట్టం—రష్యా, చైనాల మీద కావాలని దుమ్మెచల్లటం నాకు నచ్చేది కాదు. తగూపడేవాణ్ణి. అయినా, ఆయనంటే నాకు విపరీతమైన జాలి. ఎన్ని విషయాలు తెలుసనే గౌరవమూ ఉన్నాయి కాని, ఎందుకో హాస్టల్‌లో అతనితో ఎవరూ మాట్లాడరు. మహాఅయితే ఒక్క వెంకట్రావ్ తప్ప. కాలేజీలో కూడా అంతంత గానే ఎప్పుడూ ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ న్నట్టు పరధ్యానంగా ఉంటాడు. పైటి ఆయన్ని "ఫిలాసఫర్" అనీ, "అంబర చుంబి" అనీ ఎగతాళి చేస్తుంటారు చాలా మంది.

ఈరోజు మధు, విద్యల మాటలు విన్నాక కిరణ్ అంతరంగం తెలుసుకోవాలనిపించింది. మాట్లాడితే భగవంతుడో, మోక్షమో, స్వర్గమో జపించే అతన్లో ఇంత వివరీతం ఉందని అంచనా వేయలేక పోవటం అవమానంగానే వుందినాకు గత స్మృతుల్ని గట్టిగా తిరగేశాను.

o o o o

ఆనాటి డిన్నరయాక చెట్లకిందకూచున్నానే నొక్కణ్ణే. చిన్నగా చీకటి పడింది. నేలమీద ఏదో గీస్తూ చెట్ల గుసగుసలు వింటున్నా.

"అన్నా, ఒక్కడివే కూసున్నవేమే" అంటూ కిరణ్ వొచ్చాడు.

"నీ కథ ఏదో పత్రికలో చదివానే. భలే గొప్పగుంది" నేనేం మాట్లాడలేకపోయా.

"యాడ జూసినపే — మనుపుల్ని గొప్పగ స్టడీచేసినావ్ నువ్"

మళ్ళీ మౌనమే నేనయ్యా.

"ఎంతైనా మీ రాసెటోళ్ళంతా గొప్పోళ్ళనే"

"ఎవరన్నరట్లా" అన్నాను మరి మాట్లాడకపోతే బాగుండదని.

"అనకే—లేకపోతే నీ సుట్టు ఎప్పట్కి ఎంతమంది ఆడోళ్ళొందుకుంటారే"

"నోరు మంచిదైతే, అంతా...." నా మాట పూర్తికాకముందే ఆపాడు.

"అనకే—మా అసోంటోళ్ళను ఎవలు కాన్తరే?"

ఆనాడు నాకు కిరణ్ అంటే జాలే వేసింది. ఇది అమాయకత్వంకిందే జమేసు కున్నా.

o o o

మెస్‌లో సీట్లు ఫుల్ అయిపోయాయి. కొందరు మెస్‌ముందే అడ్వాన్సుగా నిలబడి విద్యార్థి రాజకీయాలు మాట్లాడుతున్నారు. నేను కాసేపయాక మళ్ళీ వొద్దామని రూంకి వెళుతుంటే కిరణ్ పట్టుకున్నాడు.

"అన్నా — ఒక చిన్న సందేహమే...."

సాగదీసాడు చెప్పమన్నాను.

"వినీల కచభర నివాస బంధుర తనూలతిక చంచలించిపోగా, అంటె ఏమన్నట్లే."

అన్నాడు. చెప్పాన్నేను. "అంత గొప్ప అర్థమున్నదాయే" అని నా నడుం పట్టుకుని ఊపాడు. నా కడుపులో తలపెట్టి "అన్నయ్యా బాగ చెప్పినవే" అని ఉక్కిరి బిక్కిరి చేశాడు. మళ్ళీ 'వినీల కచభర విలాస బంధుర' అన్నాడు. "అయితే ఇదెవలు రాసిండ్రే?" పేరు చెప్పాన్నేను "అంటె మీ డిపార్ట్‌మెంట్ అతనా"?" నోరు తెరిచాడు.

"ఆఁ"

బాగ రాశిండే "...." "...."

"అప్పొ, మీ కవి ఆడోళ్ళకు బాగ లైటు కొడ్తాడట గాదె,"

"ఛ—అదొట్టి గాసిప్"

"అమ్మో—చెప్పకు. లైటు గొట్టంది గింత మంచి గెట్ల రాసడుగని —' వినీల కచభర విలాస...." గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

ఆనాడూ కిరణ్‌లో అమాయకత్వమే కనిపించింది.

o o o

"అన్నయ్యా ఆ అమ్మాయితోని తిరుగుతాడు, అతనెవరే?"

"ఏ అమ్మాయే?" ప్రశ్నించాదైంది.

"అదే.... విన్న ఎర్ర చీర కట్టుకొచ్చింది చూడు"

"ఏమో-చీరా గీరా నేను గమనించలేదు మరి"

"శనివారం చుక్కల బ్లౌజు వేసుకొచ్చింది, గుర్తుందా?"

"ఇవన్నీ నీకెట్లాగుర్తున్నయె.... అదేపనా" చికలుచూడ...

"ఆమెనే_ఆమెపేరు విద్య" నాకాశ్చర్యంవేసింది అంత పేపుపేరు తెలుసుండి ఎందుకు దాచుకున్నట్లు? చీకలు చెప్ప దానికి వెనకాడకుండా పేరు చెప్పడానికే ఎందుకు వెన కాడినట్టు? "అదే_ఆవిద్య తోని తిరిగే అతనెవరు?"

"మాక్లాస్ మేటేనే"


"మరి_అతనోనెందుకు తిరుగుతది"

"తిరిగితే నీకేమయిందే_వాళ్లిష్టం_పెండ్లి చేసుకొంట రేమో," ఒక్కసారి భయపడ్డట్టు ఏదో జరక్కూడనిది జరిగినట్టు, వినకూడనిది విన్నట్టు మొహం పెట్టాడు.

"ఏ స్తనే-వసుంది" అప్పుడు కిరణ్‌లోని పసిపాప లాంటి తత్వాన్ని పెదవులమీద చప్పరించాను.

o o o o

మళ్ళీ గడియారం చూసుకొన్నా. ఒంటి దాటింది. క్లాసుకి ఆలస్యమయిందని పరిగెత్తుతున్నట్టు నడుస్తున్నాను. చప్పట్లు వినిపించాయి. అటుచూశాను.



కిరణ్ చెట్టుకింద ఒక్కడే కూచున్నాడు. "ఎందవేళ ఏంచేస్తున్నాడన్నా" అనుకున్నా-గోలవినిపించింది. ఇద్దరు వయసు బుసబుస పొంగే అమ్మాయిలు నెట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. సైగ చేసి వెళ్ళిపోయా. సాయంత్రం ఐదింటికి తిరిగి వచ్చేటప్పుడు కూడా కిరణ్ అక్కడే ఉన్నాడు. ఒక్క అమ్మాయే గ్రౌండ్‌లో వుంది.

○ ○ ○ ○

ఫ్రెండ్‌ని పిలుచుకుని సినిమా కెళ్దామని పైకెళుతున్నా. నన్నుదాటేసి మాట్లాడకుండానే కిరణ్ జెట్‌స్పీడ్‌లో వెళ్ళాడు.

ఎప్పుడూ తనే పిలిచి మాట్లాడేవాడు ఈ రోజు పట్టించుకోకుండా వెళ్ళేసరికి వండర్ అనిపించింది. కిరణ్‌ని ఫాలో అయాను. బాత్రూమ్‌లో కెళ్ళాడు. వెంటిలేటర్స్ లోంచి బయటికి తీక్షణంగా చూస్తున్నాడు. "ఏంటీ కథా" అని ఆరాతీస్తే తెలిసింది.

ఎదురుగా స్విమ్మింగ్ పూల్‌లో అమ్మాయిలు ఈత నేరుస్తున్నారు. ఆరోజు స్విమ్మింగ్‌పూల్‌కి "వుమెన్స్ డే" అనీ; నాకు కిరణ్‌ని చూస్తే నవ్వొచ్చింది.

కావాలని వెంకట్రావు పేపం పెట్టుకుని కిరణ్ రూం కెళ్ళాను.

తలుపుకొట్టా. కాసేపాగి తీశాడు.

నన్ను చూడటంతోనే పొంగిపోయినట్టు మొహం పెట్టాడు. నాలుకని ఇంగ్రీగా వదిలి పెట్టాడు. "రాయే.... రా, రా మా రూం పావనం జెయ్యి" అంటూ కుర్చీ చూపించాడు కూచున్నా.

కిరణ్‌ని మాట్లాడిస్తోనే రూం కలియ చూశా. పుస్తకాలు చక్కగా అమర్చబడి వున్నాయ్. బెడ్ పక్కనే ఓ విచిత్రమైన కాంబినేషన్!

భగవద్గీతను బోధిస్తున్న కృష్ణుడు - కురుక్షేత్రం వగైరా వున్న కాలెండరూ - పక్కనే "జీనత్‌అమన్" అర్ధనగ్నంగా వున్న కాలెండరూ -

మరో సారి ఆశ్చర్యం వేసింది రావిశాస్త్రి గుర్తొచ్చాడు

"ఆ కృష్ణుని ఫోటో ఎందుకోయ్ అక్కడ. పానకంలో పుడక లాగా-తీసెయ్" అన్నాను. "అదే నా కిష్టం, కొంతఆధ్యాత్మికత - కొంత సౌందర్యోపాసన" అన్నాడు తను గొప్ప ఫిలాసఫర్‌గా ఫోజు పెడుతూ-చిన్నగా నవ్వువిసుర్తూ.

"కృష్ణుని చిత్రిం చింపేస్తా" అన్నాను.

"జీనత్‌అమన్‌ని చింపేస్తానని నిన్న ఒకతను కొంచెం చింపాడు కూడా - "అని చూపించాడా పక్క.

"ఏదో ఒకటి తీసెయి" కిరణ్‌గురుత్వాకర్షణ శక్తి తేల్చుకుందామని.

"నో - వీల్లేదు అక్కడ చూస్తే అవుటయి పోతావు" అని - "తలుపు వేసి చూడు" చెప్పాడు. వేశాను -

తలుపుకే వెనక పక్క -

నన్ను నేను నమ్మలేక పోయా.... అన్నీ నగ్న చిత్రాలే - అంగాల్ని చేతుల్తో దాచుకొంటున్నట్టు - కళ్ళతో కసిగా రమ్మని పిలుస్తున్నట్టు - కొంటె చిత్రాలు చాలా వున్నాయి.

అవన్నీ వుండటం పెద్దతప్పనిపించలేదు కానీ, కిరణ్ పైకి కనబడే రూపం, లోన కనబడే రూపం భిన్నంగా వుండటమే తప్పనిపించింది. ఆయనకు భౌతికం భగవద్గీతా-ఆత్మికం అమ్మాయా? ఆ ముసుగే నాకు తప్పనిపించింది చాలా సేపు అదే వాదించా-ఆయన్లో వుండే వీక్‌నెస్ చెప్పా.

ఆయన గురించి అమ్మాయి లేమనుకుంటున్నదీ చెప్పా. ధైర్యముంటే వెళ్ళి పలకరించి మచ్చిక చేసుకోమన్నా. ఆడవాళ్ళ దృష్టిలో చులకనెందుకవుతావని అడిగా. కిరణ్ మాట్లాడలేక కొట్టడానికి వొచ్చాడు నా మీదికి.

○ ○ ○

మా ఫ్రెండ్ ఒచ్చి నా గది తలుపులు బాదాడు.

ఐదవుతుంది. లైబ్రరీ నుంచొచ్చి చిన్న కునుకేశా. వెంటనే తలుపు దబ దబ

లే చా. త లు పు తీసీ తీయటంతోనే చెప్పాడు.

"కిరణ్ పిచ్చిపిచ్చిగా అరుస్తున్నాడు - కిందపడి కొట్టుకుంటున్నాడు." అని వెళ్ళి చూశాం.

గదిలో కాలెండర్లు లేవ్ - బొమ్మల్లేవ్-పుస్తకాల్లేవ్.

రూంనిండా-బయటా కాగితపుముక్కలే.

కృష్ణుని మొహం పగిల్నట్టు చిన్నభాగం మిగిలింది.

అంగాలన్నీ కోసేసినట్టు బొమ్మల సుందరాంగులు ముక్కలు ముక్కలై —

నన్ను చూస్తూనే "రాడ్" పట్టుకొని లేచాడు. నేను పరిగెత్తా.

అందరూ దూరంగా నిలుచుని చూస్తున్నారు. విలువైన పుస్తకాలన్నీ చింపుతున్నాడు. పళ్ళకింద పెట్టి కొరుకుతున్నాడు ఒళ్ళంతా చెమట కక్కుతోంది.

కాగితాలన్నీ కుప్పగా పోసాడు. అగ్గిపుల్ల గీసి ఒక్కో కాగితానికి అంటించి కిందిమంచి చూసే జనం మీదికి విసురుతున్నాడు. కొందరు భయపడి అటూ ఇటూ పరిగెత్తుతున్నారు. హెల్తు సెంటర్ డాక్టర్‌ని తీసుకుని వార్డెనూ—చీఫ్ వార్డెనూ వచ్చారు. వాళ్ళమీదికి కాలేకాగితాలొదలటం-రాడ్ తిప్పటం చేస్తున్నాడు

'మెంటల్ కేస్-' అన్నాడు డాక్టర్. అకస్మాత్తుగా ఎందుకలా అయిపోయాడో నాకు తోచలేదు.

○ ○ ○ ○

"మీ కిరణ్‌ని సాండల్స్‌తో సన్మానించాం" అంది మధు.

కోఠిబస్‌స్టాప్‌లో బస్‌కోసం చూస్తోంది.

"పాపం ఎందుకు?" అన్నా. ఆమె అదో రకంగా నవ్వింది.

"ఎప్పుడు?"

"ఇందాకే ఓ గంట క్రితం"

"ఏం పాపం చేసాడనో ఇంత అన్యాయం చేసేరు." అన్నా చిన్నగా నవ్వుతూ.

"ఇందాక విద్యా,నేనూ. వాణీ క్యాంటీన్ నుంచీ వచ్చి బస్ కోసం చెట్టుకింద కూచున్నాం. మాదగ్గరికి బల్లిలా ఊడిపడ్డాడు ధన్‌మని "నేనంటే చులకన భావముందా మీకు-" అని పీడించాడు. మేం మూగవంగా ఉన్నాం. చెప్పమని ఒకటే గోల. "లేకపోతే - గొప్ప ఆరాధనా భావమా? నాన్సెన్స్ సిగ్గులేకపోతేసరి—" అంది విద్య. "ఏందే—నాన్సెన్సంటావా- నన్ను-నన్ను-నాన్సెన్స్- అంత చులకనా?" అంటూ అనేకం బూతులు చదువుతూ మీది మీదికొచ్చాడు. అంతే భరించలేక విద్య సాండల్స్ తీసింది. తప్పనిసరై వేసేసింది"

"పొద్దున్న నన్నూ కొట్టబోయాడు" అన్నాన్నేను.

"నిజంగా!"

చిత్రంగా చూసింది మధు.

ఆమెకు బస్సొచ్చింది. *